NILE LIMITED

An ISO 9001 Company

CIN : L27029AP1984PLC004719

PLOT NO. 24 A/A, MLA COLONY, ROAD NO. 12, BANJARA HILLS,
HYDERABAD - 500 034, INDIA Phone : +91 40 23606641
E-mail : ho@nilelimited.com website : www.nilelimited.com

5th August, 2026

To,
The Corporate Relations Dept.
BSE Ltd.,
P.J.Towers, Dalal Street, Fort,
MUMBAI – 400 001.

Scrip Code: 530129

Dear Sir,

**Sub: Newspaper cuttings of the Un-Audited Standalone and Consolidated Financial Results for the quarter ended 30th June, 2026.**

Please find the enclosed newspaper cuttings of the advertisement of the Un-Audited Standalone and Consolidated Financial Results for the quarter ended 30th June, 2026 in Prajasakti (Telugu) and Financial Express (English).

Thank you,

For NILE Limited

Rajani K
Rajani K
Company Secretary
FCS-8026

NILE LIMITED Hyd-34. Rd. No.-12, Banjara Hills

Rajani Kamatham
Digitally signed by Rajani Kamatham
Date: 2026.08.05 15:23:36 +05'30'

# Vikram Solar charts ₹16K-cr expansion

SAURAV ANAND
New Delhi, August 4

**VIKRAM SOLAR IS** building a dedicated global business vertical and exploring local manufacturing partnerships overseas as part of a ₹15,000-16,000-crore expansion that will extend its operations from solar modules to cells, wafers, ingots and battery storage, chairman and managing director Gyanesh Chaudhary told Financial Express.

The company is setting up dedicated teams and hiring across Australia, Europe, Sri Lanka and Singapore to expand exports, develop partnerships and introduce its energy solutions in new markets.

"Vikram Solar has built a strong international presence over the last two decades through overseas subsidiaries, regional offices and local teams," Chaudhary said.

The company has shipped products to more than 39 countries and crossed 10 GW of cumulative global shipments earlier this year.

It is expanding its commercial presence across Australia, Germany, Italy, Spain, Sri Lanka and the US, while building long-term partnerships with distributors and key accounts. Vikram Solar has wholly owned subsidiaries in the US, Germany, Australia and Singapore.

"In parallel with our commercial expansion, we are advancing initiatives to establish localised manufacturing and strategic supply-chain partnerships across these markets," Chaudhary said.

The overseas push comes as global buyers increasingly adopt China+1 sourcing strategies and tighten supply-chain traceability requirements, including those linked to the US Uyghur Forced Labor Prevention Act.

"Leadership is no longer defined by manufacturing scale alone, but by technology and supply-chain resilience," Chaudhary said.

**MANUFACTURING LEAP**

- The company has shipped products to more than 39 countries and crossed 10 GW of cumulative global shipments earlier this year

- The firm aims to scale installed module capacity to 15.5 GW and cell capacity to 12 GW
- The overseas push comes as global buyers increasingly adopt China+1 sourcing strategies and tighten supply-chain traceability requirements

GYANESH CHAUDHARY, CHAIRMAN AND MANAGING DIRECTOR, VIKRAM SOLAR

Vikram Solar has built a strong global presence over the last two decades via overseas subsidiaries, regional offices and local teams

The company plans to invest close to ₹15,000-16,000 crore to add 6 GW of module capacity and establish 12 GW each of solar-cell and wafer-and-ingot capacity.

The programme will be funded through internal accruals, debt and IPO proceeds, with future project financing targeted at a debt-to-equity ratio of 3:1.

Vikram Solar aims to scale installed module capacity to 15.5 GW and cell capacity to 12 GW by FY27, followed by 12 GW of wafer and ingot manufacturing by FY30.

The company currently operates a 3.2-GW facility at Falta in West Bengal and plants of 1.3 GW at Oragadam and 5 GW at Vallam in Tamil Nadu. Its upcoming Gangaikondan unit rolled out its first module earlier this month.

Vikram Solar will also launch battery energy-storage system assembly in FY27 and begin integrated battery-cell manufacturing with 7.5 GWh capacity by FY29. Its VSL Powerhive business has secured a 100-MWh order and is in advanced discussions with cell-technology licensors and manufacturing partners.

The company is also monitoring production-linked incentive allocation cycles and preparing submissions for eligible government incentive programmes.

"India has made strong progress on module manufacturing, but cell, wafer and ingot capacity remain largely import-dependent today," Chaudhary said. He expects visible improvement in domestic cell and wafer integration over the next five years, while full backward integration will remain a longer-term goal.

The expansion comes as ALMM List-II enforcement shifts fresh demand towards domestic-content-compliant products. Chaudhary expects DCR products to retain premium pricing until additional domestic cell capacity comes online, while competition and margin pressure intensify in the non-DCR market.

# Nykaa Q1 revenue up 29%

URVI MALVANIA
Mumbai, August 4

**BEAUTY AND FASHION** firm FSN E-commerce which operates the brand Nykaa, recorded 243% jump in profit after tax (PAT) for the fiscal first quarter at ₹80 crore as compared to ₹23 crore in the same quarter previous fiscal.

PAT, however, came in behind Bloomberg estimates of ₹84 crore.

Revenue from operations stood at ₹2,782 crore, up 29.1% from ₹2,155 crore in Q1FY26, marginally beating street estimates of ₹2,763 crore. Earnings before interest, taxation, depreciation and amortisation (Ebitda) came in at ₹236 crore and was up 67.8% annually, beating Bloomberg estimates of ₹230 crore.

Ebitda margin for the quarter was 8.5%, up 200 basis points while PAT margin was up 180 basis points year-on-year at 2.9%.

"This quarter marked continued acceleration in our growth momentum and Ebitda margins, both reaching their highest levels in the last 12 quarters," Falguni Nayar, executive chairperson, founder and chief executive, Nykaa said.

Consolidated GMV (gross market value) for the quarter as declared by the company stood at ₹5,590 crore, up 34% from Q1FY26 driven by 28% growth in beauty and personal care (BPC) segment and 34% growth in the fashion segment.

**MARGIN BOOST**





Nykaa's cumulative customer base grew to 60 million at the end of the June quarter.

"Our AI-led initiatives are beginning to create meaningful consumer experiences, with Virtual Closet already driving 2x higher conversion and AskNykaa, our conversational search engine, emerging as a trusted beauty advisor on the platform," Nayar added.

Beauty segment GMV grew to ₹4,105 crore from ₹3,208 crore in the fiscal first quarter while fashion segment GMV to ₹1,471 crore compared to ₹964 crore in Q1FY26.

The House of Nykaa, which consists of 13 brands – seven in beauty and six in fashion, delivered a GMV of ₹3,760 crore, up 40% annually. "Till date, we've served 18 million customers across these brands. And as a reminder, we have distribution across Nykaa platforms as well as 3P (third-party), whether that's online or offline," Adwaita Nayar, executive director, chief executive officer, Nykaa Fashion said.

Revenue from BPC segment grew 27% at ₹2,516 crore and fashion segment revenue grew 48% at ₹253 crore in Q1FY27.

Annual unique transacting customers (AUTC) in beauty grew 25% (20.8 million in Q1FY27 versus 16.1 million in Q1FY26). Fashion AUTC grew 38% annual to 4.7 million in the first quarter of FY27 as compared to 3.4 million in the same period last year.

# Exports to power Raymond Lifestyle's growth, says CEO

VIVEAT SUSAN PINTO
Mumbai, August 4

SATYAKI GHOSH, CHIEF EXECUTIVE OFFICER, RAYMOND LIFESTYLE

If turnover doubles, Ebitda has to grow more than double in three to five years' time

**RAYMOND LIFESTYLE IS** aiming to double its revenue over the next three to five years while growing earnings at an even faster pace, as the apparel and textile company sharpens its focus on exports, premium brands, digital capabilities and operational efficiency.

Speaking to FE, chief executive officer Satyaki Ghosh said the company expects its garmenting business to accelerate through FY27 as orders from the UK and Europe gather pace, aided by free trade agreements and the China-plus-one sourcing strategy.

Raymond Lifestyle derives around a fifth of its revenue from exports. In the June quarter, the garmenting business grew 50% year-on-year even as the company's overall performance remained subdued.

For the quarter ended June, Raymond Lifestyle reported a 5.9% year-on-year increase in revenue to ₹1,515.5 crore, while Ebitda rose 16.6% to ₹89.8 crore. Ebitda margin expanded to 6% from 5% a year ago. The company reported a net loss of ₹23 crore, compared with a loss of ₹20 crore in the year-ago quarter.

"If turnover doubles, Ebitda has to grow more than double in three to five years' time," Ghosh said, adding that premiumisation-led profitable growth would drive margin expansion.

Exports are expected to become a much larger growth engine. Ghosh said Raymond is seeing strong demand from Europe following the India-UK free trade agreement, with enquiries increasing across the region.

The company already manufactures more than half the suits sold globally by British menswear retailer Charles Tyrwhitt and is now winning business in categories such as shirts.

# India a critical mkt: Adobe

**INDIA IS A** "critical" market that has helped software major Adobe's generative artificial intelligence (AI) innovations over the last two years, a senior executive has said.

India stands out as a "critical" market both because of the presence of the engineering talent that does innovative work like on AI, and also as a market where solutions are adopted at scale, Ben Goodman, Adobe President, JAPAC, told PTI recently.

"India is an absolutely critical market -- in terms of engineering, in terms of the customers we get to work with, and in helping us redefine our platforms at scale," he said on the sidelines of the Adobe Summit here.

Stating that the company's presence in the country is second only to its US headquarters, Goodman said in the last two years, India has been very much on the front end of the development of its agentic products, including document cloud platform, adobe studio and express, or in the engineering around our customer experience products. **PTI**



# Persistent on track to reach $2 billion run-rate mark

GEETA NAIR
Pune, August 4


**PERSISTENT SYSTEMS IS** confident of maintaining its operating margins in the 16-17% range for this fiscal. Revenue growth is expected in all three verticals.

Vinit Teredesai, executive director and CFO, said Persistent was on track to reach the $2 billion run-rate mark in FY27.

"The large deal takes us comfortably towards the $2 billion mark," he said.

Additionally, the acquisition of Nagarro and the synergies that the combined organisation is creating put them in a completely different orbit, Teredesai said. The acquisition was part of its strategy to become a $5 billion organisation by FY31.

During the quarter, the company won a large deal for a high-tech client. It is a $650 million total contract value deal over a period of six and a half years, with a $125 million annual contract value. On a constant-currency basis, it was a 4.1% quarter-on-quarter growth.

The 8.7% sequential drop in net profits was due to a forex loss of ₹105 crore. According to Teredesai, there was significant volatility in the rupee during the quarter, as it depreciated for the first two months, and appreciated in June as the war eased.

This resulted in some hedging losses. Their debtors were revalued at the exchange rate prevailing on March 31, resulting in revaluation losses at the end of June. All these together contributed to the forex losses, he said. This should not be viewed as a recurring trend. These are unrealised mark-to-market losses, and most of these losses have been reversed in July, Teredesai said.

He pointed out that it was their 25th consecutive quarter of delivering more than 3% quarter-on-quarter growth, and very few companies are close to that benchmark. "The Nagarro acquisition will only strengthen our position and put us on a different trajectory. If you look at all the competitors who have announced results so far, our performance still stands in the top quartile," he said.

On the Nagarro acquisition, Teredesai said Persistent and Nagarro together would create a $2.9 billion engineering organisation led by AI capabilities. "We complement each other well. Customer-wise, there is very minimal overlap. Capability-wise, we bring strong cloud, infrastructure, and managed services capabilities to them. From their side, they bring SAP capabilities," he said.

Teredesai said Nagarro's enterprise valuation at €81 per share is around 1.2 times revenue and about 8 to 9 times last year's EBITDA. "You do not get a billion-dollar European presence, a well-diversified business, 18,000 employees, strong digital expertise, SAP capabilities, and all these strengths at a low price. At the same time, we do not believe we have paid a high price," he said. "As a combined organisation, our dependence on the US will reduce from over 80% to around 62%. Their European presence would increase from 8% to 22%.

Persistent secured finance of €1.4 billion from Barclays for 18 months. "We are evaluating multiple options for long-term financing. We are in discussions with multiple banks and a consortium of lenders to replace the bridge loan with a longer-term financing structure," Teredesai said.

## ధనవంతుల చేతుల్లో కీలుబొమ్మగా చట్టం

- మాజీ డిజిపి ఎబి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చట్టం ధనవంతుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్ ఛైర్మన్, మాజీ డిజిపి ఎబి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిసిఎల్ నాయకులు నల్లమోతు చక్రవర్తి, ఎదురూరి శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. కాదంబరి జెత్వానిపై నమోదైన కేసు తప్పుడు వివరాలతో చేశారని, వాటికి ఉపయోగించిన పత్రాలు నకిలీవని, బ్యాంక్ డేటిడ్‌విని సిఐడి కోర్టులో తేల్చిందని పేర్కొన్నారు, అదే పత్రాలను ఆధారంగా చేసుకుని ఆమెపైన ఛార్జీషీట్ దాఖలు చేయడం న్యాయ, దర్యాప్తు వ్యవస్థకు పూర్తి విరుద్ధమని అన్నారు. ఒకే దర్యాప్తు సంస్థ గత దర్యాప్తు నిర్ధారణలకు వ్యతిరేకంగా మరో నివేదిక ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. ఆమెకు అనుకూలంగా చెప్పిన సాక్షులతోనే వ్యతిరేక సాక్ష్యం చెప్పించడం ఆందోళనకర అంశమని పేర్కొన్నారు. జిందాల్‌కు సంబంధించిన కేసులో తనను అన్యాయంగా ఇరికించారని కాదంబరి జెత్వాని కోర్టులో పేర్కొన్నప్పటికీ దీనిపై సిఐడి ఎటువంటి దర్యాప్తు చేయలేదని విమర్శించారు. ఎన్నో కీలక కేసులను చేధించిన సిఐడి ఇప్పుడు రాజకీయ ప్రలోభాలకు గురవుతుందని అన్నారు. ప్రస్తుతం చట్టం అందరికీ సమానంగా అమలు కావడం లేదని, ధనవంతులకు, పలుకుబడి కలిగిన వారికి చట్టంగా మారిపోయిందని అన్నారు. జిందాల్ ప్లాంటు ఏర్పాటు విషయంలో ప్రభుత్వం రూ.వందల కోట్ల ప్రోత్సాహకాలు, విద్యుత్ సబ్సిడీలు, రైల్వేమార్గం, రెండు టిఎంసిల నీటి కేటాయింపు ఇచ్చిందని తెలిపారు. సిసిఎల్ అధ్యక్షులు నల్లమోతు చక్రవర్తి మాట్లాడుతూ.. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం సిసిఎల్ పోరాడుతుందన్నారు.

### చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-మొవ్వ

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మరణించిన ఘటన కృష్ణా జిల్లా మొవ్వ మండలంలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...అయ్యంకి దళితవాడ (గూడెం)కు చెందిన దంపతులు లెక్కల జయరాజు, నిర్మల దంపతులకు కుమారుడు వినయ్ కుమార్ (21) ఉన్నారు. సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలోని వెంకన్న చెరువులో గేదెను కడగడానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు నీటి లోతుల్లోకి వెళ్లడంతో బయటకు రాలేక ఊపిరాడక వినయ్ కుమార్ మరణించారు. మంగళవారం ఉదయం స్థానికులు చెరువులో మృతదేహాన్ని గమనించడంతో ఈ ఘటన వెలుగు చూసింది. సమాచారం తెలుసుకున్న కూచిపూడి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆకివీడులో మళ్లీ టెన్షన్

- భారీగా పోలీసుల మోహరింపు
- తెల్లవారేసరికి చర్చి పాక తొలగింపు
- పట్టా భూముల్లో సర్వే ఇళ్ల తొలగింపుకు మార్కింగ్

ఆకివీడులో చర్చి తొలగించిన స్థలంలో ప్రభుత్వ స్థలం అంటూ ఏర్పాటు చేసిన హెచ్చరిక బ్యానర్, పాకల తొలగింపు ప్రదేశంలో మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి - ఆకివీడు

ఆకివీడులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. స్థానిక పెదపేట నుండి ఐ.భీమవరం రోడ్డులో లయన్స్ హాలు వరకు వందల సంఖ్యలో పోలీసులు మోహరించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక అంతా ఆందోళనకు గురయ్యారు. ఆకివీడు పెదపేట వెనుక భాగంలో ఐ.భీమవరం రోడ్డుకు ఆనుకుని ఉండే సుమారు రెండెకరాల భూమిలో వందేళ్ల క్రితం నుంచి దళితులు వరి సాగు చేసుకునేవారు. కాలక్రమంలో ఆ భూమి క్రైస్తవ మిషనరీ సంఘాల చేతుల్లోకి వెళ్లింది.

ప్రస్తుతం అది ప్రభుత్వ పోరంబోకు భూమి అని అధికారులు, కాదు ఆ భూమి తమదేనని దళితులు, క్రైస్తవ సంఘాల మధ్య వాదన సాగుతోంది. దీంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ భూమిపై నిర్ణయం తీసుకోవాలని జిల్లా అధికారులను కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో జాయింట్ కలెక్టర్ సోమవారం రాత్రి పోరంబోకు భూమిగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రాత్రికి రాత్రి వందల సంఖ్యలో ఆ ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. ఆ స్థలంలో ఉన్న క్రైస్తవ ప్రార్థనాలయాన్ని వినియోగిస్తున్న పాకలను తొలగించారు. సమీపంలో ఉన్న 17 ఇళ్ల తొలగింపునకు మార్కింగ్ వేశారు. అయితే ఆ ఇళ్లలో కొన్నింటికి గతంలోనే ప్రభుత్వం పట్టాలివ్వడం గమనార్హం. ఈ ప్రక్రియ అంతా మంగళవారం తెల్లవారేసరికి అధికార యంత్రాంగం పూర్తి చేయడంతో ఆ ప్రాంతవాసులంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**అర్ధరాత్రి ఖాళీ చేయించడం, మార్కింగ్ సరికాదు : సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్**

సుమారు వంద సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వం ఒక్కసారిగా స్వాధీనం చేసుకోవడం సరైన విధానం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ఖండించారు. స్థానిక పెదపేటలో 80 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి ఇళ్లకు మార్కింగ్ చేసి ఖాళీ చేయమనడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారులు దుందుడుకు చర్యలను ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. అంతకుముందు మార్కింగ్ వేసిన ఇళ్లను సిపిఎం బృందం పరిశీలించింది.

అమరావతి లో నిర్మాణాలను పరిశీలిస్తున్న మంత్రులు పి నారాయణ, అనగాని సత్య ప్రసాద్, సవిత

## లాటరీ ద్వారా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్వార్టర్లు కేటాయింపు

- 13న పరిపాలన శాఖకు అప్పగించనున్న ముఖ్యమంత్రి
- రాజధానిలో పర్యటించిన మంత్రులు అనగాని, నారాయణ, సవిత

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

లాటరీ పద్ధతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలను ప్రజాప్రతినిధులకు కేటాయించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ భవనాలను 13న జిఎడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించనున్నట్లు తెలిపారు. మంగళవారం అమరావతిలో మంత్రులు పి నారాయణ, అనగాని సత్యప్రసాద్, సవిత పర్యటించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ తో పాటు ఐకానిక్ భవనాలు, మంత్రుల బంగ్లా నిర్మాణ పనుల తీరును సహచర మంత్రులకు మంత్రి నారాయణ వివరించారు. భవనాల పరిశీలన అనంతరం సత్య ప్రసాద్ మాట్లాడుతూ... టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే భవన సముదాయాల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అమరావతిలో ఇతర నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయని, మంత్రి నారాయణ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గొడ్డలిపోటు ఐదేళ్లు అమరావతిలో విధ్వంసం సృష్టించిందని వైసిపినుద్దేశించి విమర్శించారు. క్రెడిట్ చోరీలో వారిని మించిన వారు లేరని ఎద్దేవా చేశారు. సవిత మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా 33,000 ఎకరాలు రైతులు ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో అమరావతి నిర్మాణానికి ఒప్పుకుని తర్వాత జగన్ మోహన్ రెడ్డి మాట మార్చారని, మూడు ముక్కలాటతో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల్లో వైసిపి గందరగోళం సృష్టిస్తోందన్నారు. భావితరాల కోసం మంచి రాజధానిని ప్రజలకు అందిస్తామని తెలిపారు.

### నీటి ఎద్దడి ప్రాంతాల్లో జెజెఎం పనులు వేగవంతం

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా చేపట్టిన అమరజీవి జలధార ప్రాజెక్టుల పురోగతిపై ఆయన మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్ల వ్యయంతో చేపట్టిన అమరజీవి జలధార ప్రాజెక్టుల ద్వారా సుమారు 33 లక్షల మందికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నిర్దేశ గడువులోగా ఇంటేక్ వెల్స్, నీటి శుద్ధి కేంద్రాలు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.1,650 కోట్లతో అమలు చేస్తున్న మెగా వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించనున్నట్లు అధికారులు వివరించారు. రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణం కొనసాగుతోందని, 111 ఎంఎల్‌డి, 75 ఎంఎల్‌డి సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ.151 కోట్లకు పైగా వ్యయం చేయగా, 182 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.5 లక్షల మందికి తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం కొనసాగుతోందని, రెండు ప్రాజెక్టుల కింద కలిపి సుమారు 400 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని వివరించారు.

అమరావతిపై ఉప రాష్ట్ర పతికి పుస్తకాన్ని అందజేస్తున్న టిడిపి ఎంపీలు

## ఉపరాష్ట్రపతికి అమరావతి పుస్తకం అందజేత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతిపై ముద్రించిన పుస్తకాన్ని టిడిపి ఎంపీలు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు మంగళవారం అందజేశారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో పలువురు ఎంపిలతో కలిసి సిపి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతి రాజధానిపై 'బిల్ట్ బై ద పీపుల్ సెక్యూర్డ్ బై డెస్టినీ' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాల వారసత్వం నుంచి, రాజధాని పరిరక్షణ కోసం అమరావతి రైతులు, మహిళలు 1,631 రోజుల పాటు చేసిన సుదీర్ఘ పోరాట విశేషాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. 2024 జూన్ రెండు నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పునరుద్ధరించిన చారిత్రక పరిణామాలు ఈ పుస్తకంలో వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఎన్‌డిఎ ప్రభుత్వ మద్దతుతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.

## వైసిపిలో చేరిన గూడపాటి

- ఆహ్వానించిన జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రేపల్లె నియోజకవర్గం టిడిపి నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు.. వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో మంగళవారం వైసిపిలో చేరారు. మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు గూడపాటి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఆయనకు జగన్ స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గూడపాటి శ్రీనివాసరావుతో పాటు వైసిపిలో చేరిన ప్రతి ఒక్కరినీ వైసిపి ఆదరిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో మోహన్‌కు తమ్ముడిగానే భావించి, రాబోయే ఎన్నికల్లో గెలిపించే దిశగా అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. జిఎస్ రాజుతో, రేపల్లెలో మరీ ముఖ్యంగా పట్టణంలో పార్టీ బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని వెంకట్రామయ్య (నాని), మేరుగ నాగార్జున, ఎంపి మిథున్‌రెడ్డి, మాజీ ఎంపి నందిగం సురేష్, రేపల్లె నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జి పి నాగమోహనకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పాల్గొన్నారు.

## పులిని వేటాడిన కేసులో ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - గిద్దలూరు (ఒంగోలు)

రాచర్ల ప్రాంతంలో ఇటీవల పులిని వేటాడిన కేసులో ఏడుగురు నిందితులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గిద్దలూరు అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

పోస్టుమార్టం, నమూనాల సేకరణ సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టి, ఎన్‌టిసిఎ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ) నిబంధనలకు అనుగుణంగా ఘటనా స్థలాన్ని పరిశీలించారని తెలిపారు. పులి కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి, ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం వివిధ ప్రయోగశాలలకు నమూనాలు పంపినట్లు వివరించారు. సాంకేతికత, డాగ్ స్క్వాడ్‌తో పాటు హనుమాన్ టీమ్ సహకారంతో నిందితుల ఆచూకీ కనిపెట్టినట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి వేటకు ఉపయోగించిన నాటు తుపాకీ, గొడ్డలితో పాటు ఏడు పులి గోర్లు, ఎముకలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రాచర్ల మండలం జె.పి.చేరువు రెవెన్యూ పరిధిలో నాటు తుపాకీతో పులిని కాల్చి చంపినట్లు విచారణలో తేలడంతో వ్యక్తులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మిగిలిన పులిగోర్లు ఏమయ్యాయి, అరెస్టయిన వ్యక్తులతో పాటు పులిని చంపడంలో ఇంకా ఎవరి పాత్రయినా ఉందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు నాషా కుమారి తెలిపారు.

# యుపిఐ చెల్లింపులపై మళ్లీ మర్చంట్ ఛార్జీలు..?

- చట్ట సవరణకు కేంద్రం ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ :** యుపిఐ చెల్లింపులపై మళ్లీ మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) విధించాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ సవరణ బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీంతో బ్యాంక్‌లు, ఫిన్‌టెక్ సంస్థలకు వ్యాపారులు కొత్తగా చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలపై వ్యాపారుల నుంచి ఎలాంటి ఎండిఆర్ వసూలు చేయడం లేదు. అయితే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నిర్వహణకు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు స్థిరమైన ఆదాయం అవసరమనే డిమాండ్ నేపథ్యంలో ఈ మార్పులు తీసుకురానున్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్న ప్రతిపాదన ప్రకారం వార్షిక టర్నోవర్ రూ.1.5 కోట్లకు పైగా ఉన్న వ్యాపారులు చేసే రూ.2,000కు మించిన యుపిఐ లావాదేవీలపై 0.3 శాతం నుంచి 0.5 శాతం వరకు ఎండిఆర్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న వ్యాపారులు, వినియోగదారులకు మాత్రం మినహాయింపు ఉండే అవకాశాలు ఉన్నాయి.

జులైలో యుపిఐ ద్వారా 2360 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి మొత్తం విలువ రూ.29.9 లక్షల కోట్లకు చేరింది. ఫోన్‌పే, గూగుల్ పే, పేటియం వంటి సంస్థలు యుపిఐ మార్కెట్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ అంచనా ప్రకారం రూ.2,000కు పైబడిన లావాదేవీలు మొత్తం సంఖ్యలో కేవలం 4 శాతం ఉన్నాయి. వాటి విలువ మొత్తం వ్యాపార చెల్లింపుల్లో 67 శాతం ఉంటుందని అంచనా. ప్రతిపాదిత ఎండిఆర్ అమల్లోకి వస్తే డిజిటల్ పేమెంట్స్ పరిశ్రమకు ఏటా రూ.5,000 కోట్ల నుంచి రూ.10,000 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఛార్జీల శాతం, అమలు తేదీపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

**వినియోగదారుల్లో తీవ్ర వ్యతిరేకత**

పెద్ద మొత్తాల డిజిటల్ లావాదేవులపై కేంద్ర ప్రభుత్వం మెర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) రుసుంను మళ్లీ తీసుకొస్తే తాము లావాదేవీలను నిలిపివేస్తామని సగంపైగా ప్రజలు తెలిపారు. రూ.3,000 పైచిలుకు లావాదేవుల కోసం తాము యుపిఐ వాడకాన్ని నిలిపివేస్తామని 53 శాతం మంది వినియోగదారులు ప్రముఖ సర్వే సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా 322 జిల్లాల నుంచి 45,000 పైగా మంది నుంచి అభిప్రాయాలను సేకరించింది. రూ.3,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవులపై ఎండిఆర్ విధిస్తే వారిలో 27 శాతం మంది క్రెడిట్ కార్డులకు, 14 శాతం మంది డెబిట్ కార్డులకు, మరో 12 శాతం మంది బ్యాంక్ బదిలీలు లేదా నగదు చెల్లింపులకు మారిపోతామని తెలిపినట్లు సర్వే వెల్లడించింది. అయితే వ్యాపారులే ఈ రుసుం భారాన్ని భరిస్తేనే తాము యథావిధిగా యుపిఐని వాడుతామని 18 శాతం మంది పేర్కొనగా.. తామే ఆ రుసుం చెల్లించాల్సి వచ్చినా యుపిఐని కొనసాగిస్తామని 12 శాతం మంది తెలిపారు.